07–04–2020

అమరావతి

# కోవిడ్ –19 నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష

- అమరావతి:కోవిడ్ నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష
- సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు హాజరు

## క్రమంగా కరోనా కేసులు తగ్గే అవకాశం – అధికారుల విశ్లేషణ:

- రాష్ట్రంలో నమోదైన పాజిటివ్ కేసులపై వివరాలు అందించిన అధికారులు
- సోమవారం సాయంత్రం 6 గంటనుంచి మంగళవారం ఉదయం వరకూ 150 కోవిడ్ నిర్ధారణా పరీక్షలు నిర్వహించామన్న అధికారులు
- ఒకే పాజిటివ్ కేసు వచ్చిందన్న అధికారులు
- ఢిల్లీ నుంచి వచ్చిన వారికి, వారి ప్రైమరీ కాంటాక్టులకు దాదాపు పరీక్షలు పూర్తయ్యాయని వెల్లడించిన అధికారులు
- క్రమంగా కేసులు సంఖ్య తగ్గవచ్చని భావిస్తున్న అధికారులు
- ఉదయం 9 గంటలవరకూ మొత్తం 304 పాజిటివ్ కేసులు నమోదు
- ఢిల్లీ నుంచి వచ్చిన వారిలో 997 మందికి పరీక్షలు, ఇందులో 196 మందికి కరోనా పాజిటివ్
- వీరితో కాంటాక్ట్ అయిన వారు, కలిసి ప్రయాణించిన వారు, కనీసం 3–4 గంటలు వారితో ఉన్నవారిలో 2400 మందికి పరీక్షలు
- ఇందులో కోవిడ్ –19 పాజిటివ్‌గా వచ్చిన వారు 84
- ఢిల్లీ నుంచి వచ్చిన వారు, వారి ప్రైమరీ కాంటాక్టుల్లో 280 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ
- విదేశాలనుంచి వచ్చిన వారికి 205 మందికి పరీక్షలు

- ఇందులో 11 మందికి కరోనా పాజిటివ్
- విదేశాలనుంచి వచ్చిన వారితో కాంటాక్టు అయిన 120 మందికి పరీక్షలు
- వీరిలో 6 గురికి పాజిటివ్ వచ్చింది
- కరోనా లక్షణాలున్నాయని భావించి 134 మందికి పరీక్షలు చేస్తే 7 గురికి పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది.

**హాట్‌స్పాట్లు, కుటుంబ సర్వే ద్వారా గుర్తించిన వారు, ర్యాండమ్ పరీక్షలపై దృష్టి:**

- ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వారు, వారి ప్రైమరీ కాంటాక్ట్‌స్‌కు పరీక్షలు పూర్తయిన తర్వాత ఎవరెవరికి పరీక్షలు నిర్వహించాలన్న దాని పైనా సమావేశంలో చర్చ.
- కుటుంబ సర్వేద్వారా జలుబు, దగ్గు, జ్వరం, గొంతునొప్పి లాంటి ఏదో ఒక లక్షణంతో బాధపడుతున్నవారిని గుర్తించి వారికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడి.
- హాట్‌స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో ర్యాండమ్ సర్వేపైన కూడా దృష్టిపెట్టాలని స్పష్టంచేసిన సీఎం
- వైజాగ్‌లో నిర్వహించిన పద్ధతిలో ర్యాండర్ సర్వేలు జరగాలని అ«ధికారులకు సీఎం ఆదేశం.

**వసతులు, సదుపాయాల మెరుగుపై దృష్టి:**

- క్వారంటైన్లు, క్యాంపుల్లో ఉన్న సదుపాయాలు, వసతులను పెంచడానికి ప్రధానంగా దృష్టిపెట్టాలని ఆదేశించిన సీఎం.
- ప్రభుత్వం ఆధ్వర్యంలోని వివిధ క్వారంటైన్లలో సుమారు 5300కుపైగా ప్రజలున్నారని వివరాలందించిన అధికారులు
- విదేశాలనుంచి వచ్చిన వారిలో ఇంకా హోం క్వారంటైన్‌లో ఉన్నవారు 19,247. వీరిని ప్రత్యేక యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నామన్న అధికారులు.
- వీరి ఐసోలేషన్ పీరియడ్ ముగిసిందని, ముందు జాగ్రత్త చర్యగా హోం క్వారంటైన్ కొనసాగిస్తున్నామని వెల్లడించిన అధికారులు.

- వీరుకాక ఒక లక్ష మంది వరకూ హోం క్వారంటైన్‌లో వాలంటీర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పర్యవేక్షణలో ఉన్నారని, సిబ్బంది ఎప్పటికప్పుడు వీరిని పర్యవేక్షిస్తున్నారని వెల్లడించిన అధికారులు.

**కోవిడ్ ఆస్పత్రుల సన్నద్ధతపై దృష్టి:**

- క్రిటికల్ కేర్ కోసం నిర్దేశించిన కోవిడ్ ఆస్పత్రులు, అలాగే జిల్లాల వారీగా నిర్దేశించుకున్న కోవిడ్ ఆస్పత్రుల సన్నద్ధతపైనా దృష్టిపెట్టాలని ఆదేశించిన సీఎం.
- ఈ ఆస్పత్రుల్లో సదుపాయాల్లో నాణ్యత ఉండాలని స్పష్టంచేసిన సీఎం.
- రూపొందించుకున్న ఎస్‌ఓపీ ప్రకారం ... ప్రమాణాలు పాటించాలని స్పష్టంచేసిన సీఎం.
- వచ్చే సోమవారం నాటికి అనుకున్న ప్రమాణాల ప్రకారం వీటన్నింటిలోనూ వసతులు ఏర్పాటు చేస్తామన్న అధికారులు.
- అలాగే క్వారంటైన్లు, క్యాంపుల్లో కూడా మరోసారి వసతులపై పరిశీలన చేసి, ఎక్కడైనా మెరుగుపరచాల్సిన అంశాలు ఉంటే.. వెంటనే దృష్టిపెట్టాలని సీఎం ఆదేశం.

**వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్‌పై సమీక్ష:**

- వరి, మొక్కజొన్న  కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని వెల్లడించిన అధికారులు.
- ప్రతిరోజూ కనీసం 150 ట్రక్కుల వరకూ అరటిని ఎగుమతిచేస్తున్నామని, మరోవైపు మార్కెటింగ్‌శాఖకూడా కొనుగోలుచేసి స్థానిక మార్కెట్లకు సరఫరాచేస్తున్నామని వెల్లడించిన అధికారులు.
- టమోటా క్రమంగా దిగుమతులు తగ్గుతున్నందున మార్కెట్లోనే అమ్ముడుపోతోందని... ఈ పంట విక్రయం విషయంలో సమస్యలు తొలగిపోయాయని వెల్లడించిన అధికారులు.
- బొప్పాయి, మామిడి పంట కొనుగోలుపైనా దృష్టిపెట్టామని వెల్లడించిన అధికారులు.

- కర్నూలు వెలుపల ఉల్లిమార్కెట్ ఏర్పాటుచేసి.. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించిన అధికారులు.
- ఆక్వా ఉత్పత్తుల్లో కూడా క్రమంగా ఎగుమతులు పెరిగాయని, కనీసం రోజుకు 40 కంటైనర్ల వరకూ ఎగుమతి అవుతోందని తెలిపిన అధికారులు.
- అలాగే ప్రాససింగ్, కోల్డు స్టోరీజీ ప్లాంట్లు కూడా దాదాపుగా తెరుచుకున్నాయని వెల్లడించిన అధికారులు.
- అక్కడక్కడా అకాల వర్షాలపై ఆరాతీసిన సీఎం. సంబంధిత రైతులను గుర్తించి వారిని ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం. చర్యలు చేపట్టామని వెల్లడించిన అధికారులు.